

మానవ హక్కుల ఉక్కు సంకల్పానికి

**శాంతి నోబెల్**

ఇరాన్ హక్కుల కార్యకర్త నర్గీస్ మొహమ్మదీకి పురస్కారం

మహిళల అణచివేతపై పోరు


జైలు నిర్బంధంలో ఉండగానే శాంతి బహుమతి


› 8


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

**గ్రూప్-4 ఫైనల్ 'కీ' విడుదల**

పేపర్-1లో 7 ప్రశ్నలు తొలగింపు

› 4


శనివారం SATURDAY 7.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+10+16/12 Pages: 10+10+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 123 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి


శనివారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-00. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి ఉదయం 8-09 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: పునర్వసు రాత్రి 11-56 వరకు. వర్జ్యం: ఉదయం 10-45 నుంచి పగలు 12-30 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి పగలు 10-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-08 నుంచి ఉదయం 6-55 వరకు. అమృతకాలం: రాత్రి 9-18 నుంచి రాత్రి 11-03 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




కేన్స్ టెక్నాలజీ సీఎండీ రమేశ్ కన్నన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి, కేన్స్ సెమికాన్ చైర్‌పర్సన్ సవితా రమేశ్ తదితరులు

# కేన్స్ పెట్టుబడి ₹2800 కోట్లు

## కొంగరకలాన్‌లో భారీ పరిశ్రమ ఏర్పాటు

- ఆధునిక సాంకేతికతతో ప్రపంచస్థాయి ప్లాంట్
- ఐఐటీ బాంబే సహకారంతో ఆర్&డీ కేంద్రం
- రెండువేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు
- మంత్రి కేటీఆర్‌తో కేన్స్ ప్రతినిధుల సమావేశం

తెలంగాణలో సెమికండక్టర్ ఓఎస్ఏటీ, కాంపౌండ్ సెమికండక్టర్ టెక్నాలజీతో కంపెనీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన కేన్స్ టెక్నాలజీ సంస్థకు అభినందనలు. 2800 కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న యూనిట్ ద్వారా రెండువేల మందికిపైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కేన్స్ రాక తెలంగాణకు వ్యూహాత్మక పెట్టుబడి అవుతుంది. తెలంగాణలో సెమికండక్టర్ అనుకూల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

\- మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు మరో భారీ పెట్టుబడి రానున్నది. కేన్స్ టెక్నాలజీ సంస్థ సెమికండక్టర్ ఓఎస్ఏటీ, కాంపౌండ్ సెమికండక్టర్ టెక్నాలజీతో కంపెనీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.2800 కోట్లు పెట్టుబడి పెడతామని తెలిపింది. ఈ కంపెనీ ద్వారా రెండువేల మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రగతిభవన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో కేన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రమేశ్ కణ్ణన్, చైర్ పర్సన్ సవిత రమేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కంపెనీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనిని రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఏర్పాటు చేయనున్నారు.

**కేన్స్‌కు స్వాగతం: కేటీఆర్**

కేన్స్ సంస్థకు మంత్రి కేటీఆర్ స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో సెమీకండక్టర్ అనుకూల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. కేన్స్ రాక తెలంగాణకు వ్యూహాత్మక పెట్టుబడి అవుతుందని అభిప్రాయపడ్డారు. సెమికండక్టర్ ఎకోసిస్టమ్‌కు ఆదర్శవంతమైన గమ్యస్థానంగా తెలంగాణను మారుస్తామని హామీ ఇచ్చారు. కేన్స్ టెక్నాలజీ సీఎండీ రమేశ్ కన్నన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మక ఓఎస్ఏటీ, ఏటీఎంపీ ప్లాంట్ కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఉత్సుకతతో ఎదురుచూస్తున్నామని చెప్పారు. కొంగరకలాన్‌లో ఏర్పాటుచేసే యూనిట్ అత్యాధునిక సాంకేతికత, యంత్రాలతో ప్రపంచస్థాయి ప్లాంట్‌గా ఉంటుందని సవిత రమేశ్ తెలిపారు. కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్‌కు మూడు దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ రంగంలో ఉన్న స్వదేశీ సంస్థ ఇది. ఐఐటీ బాంబే సహకారంతో పరిశోధన కోసం కేన్స్ సెమికాన్ అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి, ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సుజయ్ కరంపురి, కేన్స్ సెమికాన్ సీఈవో రఘు పనికర్ తదితరులు పాల్గొన్నారు.



**సెమికండక్టర్ల విభాగంలోకి**

### తొలి అడుగు

దేశీయ ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ సంస్థ కేన్స్ టెక్నాలజీ నూతన విభాగంలోకి అడుగుపెట్టబోతున్నది. మూడు దశాబ్దాలకు పైగా ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేస్తున్న ఈ దిగ్గజ సంస్థ.. సెమికండక్టర్ల తయారీ విభాగంలోకి ప్రవేశిస్తున్నది. తెలంగాణలో అవుట్‌సోర్స్ సెమికండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్ట్(ఓశాట్), అసెంబ్లింగ్-టెస్టింగ్, మార్కెటింగ్ అండ్ ప్యాకేజింగ్ (ఏటీఎంపీ) యూనిట్లను నెలకొల్పడానికి ముందుకొచ్చింది.

# సాగు కళకళ

తెలంగాణ పదేండ్ల వ్యవసాయ ప్రగతి నివేదిక

# రైతు జేబు గలగల


## ప్రభుత్వ పథకాలతో వెల్లివిరిసిన ఐదు విప్లవాలు



ఒకప్పుడు కరువుతో పొలాలు బీడువడిన నేల.. నేడు దేశానికే అన్నంగిన్నెగా మారింది. ఊర్లు వలసపోయిన నేల.. నేడు ఇతర రాష్ట్రాల కూలీలకు ఉపాధిని అందిస్తున్నది. చినుకుకోసం తపించిన నేల.. నేడు ప్రాజెక్టులతో జలనర్తనం చేస్తున్నది. తెలంగాణలో సాగు సంబురమైంది. యావత్తు దేశమే ఆశ్చర్యపోతున్నది. తెలంగాణలో పంటల సాగు విస్తీర్ణం గడిచిన 10ఏండ్లలో 131 లక్షల ఎకరాల నుంచి నేడు 238 లక్షల ఎకరాలకు పెరిగింది.

› 7

- వ్యవసాయాన్ని పండుగ చేసి చూపిన కేసీఆర్
- రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పథకాలు
- సాగు విస్తీర్ణం 81%, పంట ఉత్పత్తి 145% పెంపు
- దేశ సాగుకు తెలంగాణే వేగుచుక్క: నిరంజన్‌రెడ్డి




*సాగు విస్తీర్ణం–లక్షల ఎకరాల్లో, ఉత్పత్తి–లక్షల టన్నుల్లో

**తెలంగాణలో రైతు సంక్షేమం | కర్ణాటకలో సాగు సంక్షోభం**

# రైతు మెడకు ఉరితాడు

## కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అన్నదాతల బలవన్మరణాలు

- అందని సాయం.. అప్పుల ఊబిలో రైతులు
- కరువుతో మరింత దుర్భరంగా పరిస్థితులు
- ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్రాలు విఫలం
- బెళగావిలో పర్యటిస్తున్న కేంద్ర బృందం ఎదుటే ఆత్మహత్యకు అన్నదాత యత్నం

› 8



**2022 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 1,219 మంది రైతుల ఆత్మహత్య**

# సింగరేణి తెలంగాణదే!

## గనులున్న రాష్ట్రానికే సర్వహక్కులు.. ఎట్టకేలకు కేంద్ర హోంశాఖ స్పష్టీకరణ



- ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు లేఖలో వెల్లడి
- అటార్నీ జనరల్ సలహా ఆధారంగా నిర్ణయం
- సింగరేణిపై ఆంధ్రప్రదేశ్ పేచీకి ఇక ఫుల్‌స్టాప్

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): నల్లబంగారు సిరులను కడుపులో దాచుకొన్న సింగరేణి కాలరీస్ పూర్తిగా తెలంగాణకు చెందుతుందని కేంద్రప్రభుత్వం స్పష్టంచేసింది. సింగరేణిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ లేఖలు రాసింది. ఏపీలో సింగరేణికి ఎలాంటి బొగ్గు గనులు లేనందున, ఆ సంస్థ పూర్తిగా విస్తరించి ఉన్న తెలంగాణకే అది సొంతమని అటార్నీ జనరల్ తేల్చటంతో ఆయన సలహాను తుది నిర్ణయంగా పరిగణిస్తున్నామని చెప్తూ దాదాపు దశాబ్దకాలంగా నలుగుతున్న సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టేసింది. ఉమ్మడి ఏపీ పునర్వ్యవస్థీకరణ తర్వాత రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల విభజన సందర్భంలో సింగరేణిలో తమకూ వాటా ఉన్నదని ఏపీ వాదించింది. సింగరేణిపై సర్వహక్కులూ తెలంగాణకే చెందుతాయని కేంద్ర హోం శాఖ ఎట్టకేలకు ప్రకటించింది. రాష్ట్ర విభజన సమస్యల్లో ఒకటైన సింగరేణిపై తెలంగాణ ప్రభుత్వం మొదటినుంచి ఒకే మాటపై ఉన్నది. చట్టంలోని నిబంధనల ప్రకారం సింగరేణి తెలంగాణదేనని వాదిస్తూ వచ్చింది. బొగ్గు గనులన్నీ తెలంగాణలోనే ఉన్నాయని కేంద్రానికి స్పష్టం చేస్తూ వస్తున్నది. విభజన

› 7వ పేజీలో




మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# మెదక్ డీసీసీ అధ్యక్షుడు బీఆర్ఎస్‌లోకి

- తిరుపతిరెడ్డిని సాదరంగా స్వాగతించిన కేటీఆర్
- మైనంపల్లి చేరికతో కాంగ్రెస్‌కు నాయకుల గుడ్‌బై

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో తిరుపతిరెడ్డితోపాటు ఆయన అనుచరులు భారీ సంఖ్యలో గులాబీ కండువా కప్పుకున్నారు. వీరిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన తిరుపతిరెడ్డి లాంటి నాయకులను కాంగ్రెస్

› 7వ పేజీలో



# 2 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్!

## తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు

- 8-10 తేదీల మధ్య షెడ్యూల్ విడుదలకు అవకాశం
- నవంబర్-డిసెంబర్ నెలల్లో పలు దశల్లో పోలింగ్
- కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల సమాచారం
- 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఈసీఐ సమావేశం



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రెండురోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నది. 8 నుంచి 10వ తేదీలోపు ఏ క్షణమైన షెడ్యూల్ విడుదల కావచ్చని ఈసీ వర్గాలు తెలిపాయి. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ రెండోవారంలో మొదలై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని ఈసీ వర్గాలను ఉటంకిస్తూ

› 8వ పేజీలో



# వచ్చే 10 రోజులు వేడి గాలులు

## పెరుగనున్న పగటి ఉష్ణోగ్రత

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వేడి వాతావరణం నెలకొన్నది. రాబోయే పది రోజులు పగటి ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది. ఫిబ్రవరి చివరి వారం, మార్చి మొదటి వారంలో ఉండే మాదిరిగా ప్రస్తుతం వాతావరణం ఉంటుందని చెప్పింది. నైరుతి తిరోగమనం ప్రారంభం కాగా, అక్టోబర్ 15 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. రాష్ట్రంలో ఈ నెల 9 వరకు పలు చోట్ల అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది.